# నాటికా వాటిక

## ఓ నవరసాల మేళవిక



రచయిత: మురళీధర శర్మ

# నాటికా వాటిక

## ఓ నవరసాల మేళవిక


రచయిత

**మురళీధర శర్మ**



పబ్లిషర్స్

**విన్‌గేట్ పబ్లిషర్స్**

డోర్ నెం. 45-44ఎ/1, 80' రోడ్, అక్కయ్యపాలెం

విశాఖపట్నం - 530 016

ప్రథమ ముద్రణ : 2012
ప్రతులు : 1000
అన్ని హక్కులు రచయితవి

ఇందులోని నాటికలను ప్రదర్శించదలచినవారు రచయిత అనుమతి పొందగలరు

వెల : **200 రూ॥లు**

ప్రతులకు సంప్రదించండి :
**మురళీధర శర్మ**
సెల్ : 94901 78366

పబ్లిషర్స్ :
**విన్‌గేట్ పబ్లిషర్స్**
డోర్ నెం. 45-44ఎ/1, 80' రోడ్
అక్కయ్యపాలెం, విశాఖపట్టణం - 530 016
సెల్ : 9440674996

# విషయ సూచిక


01. కళ్యాణ వైభోగం 1
02. నాకు రిటైర్మెంటు లేదు 21
03. ఏమిటి సంగతి? 39
04. పాపం బాబాయ్ 50
05. తరాలూ - అంతరాలు 71
06. డాక్టరు గారి భార్య 92
07. బలే మంచి అల్లుడు 113
08. సెల్ వరల్డ్ 132
09. ఋణానుబంధం 143
10. ఇరుగూ–పొరుగూ 160
11. యత్ర నార్యేషు పూజ్యంతే 172
12. నైస్ వైఫ్ 183
13. చిలక జోస్యం 195
14. లేడీ టైపిస్ట్ 205
15. కోరికలే గుర్రాలయితే 213
16. కనబడుట లేదు 225
17. జీవన రహస్యం 233
18. సిటీ లైఫ్‌లో పిటీవైఫ్ 242
19. సర్వేంద్రియాణాం 251
20. బోనసొచ్చింది 261
21. ఆషాఢస్య ప్రథమదివసే 271
22. బొంబు బూచి 280
23. వీరీ .. వీరీ .. గుమ్మడిపండు .. వీడిపేరేమి ? 288
24. రాంగ్ నెంబర్లో రైట్ మెంబర్ 296
25. ధనమా - ఇంధనమా 306
26. ఈ చదువులకో నమస్కారం 315
27. కిడ్నాప్ 324
28. మాటకారి 332
29. చీకటి వెలుగులు 336
30. తప్పెవరిది ? 344
31. నీవు నేర్పిన విద్యయే 356
32. సినీ వ్యామోహం 359
33. ఆర్.టీ.సీ. బస్సులో 367
34. వడ్లగింజలో బియ్యపు గింజ 374
35. అమెరికా కోడలు 383
36. పెన్ ఫ్రెండ్ 391
37. అల్లుడొచ్చేడు 400
38. కామెంట్రీలో కామ్ఎంట్రీ 411
39. వధువు కావలెను 422
40. హనుమంతరావూ–హనీమూన్ 432
41. టీ.వీ. కొందాం 439

# కళ్యాణ వైభోగం

| ఇందలి పాత్రలు | | |
|---|---|---|
| విశ్వనాథం | - | వరుడి తండ్రి |
| రాఘవరావు | - | వధువు తండ్రి |
| లలిత | - | వధువు తల్లి |
| ప్రేమ్ కుమార్ | - | వరుడు |
| సరళ | - | వధువు |
| ఈశ్వరరావు | - | రాఘవరావు స్నేహితుడు |
| ఉమ | - | ఈశ్వర రావు భార్య |
| నారాయణరావు | - | ఈశ్వరరావు స్నేహితుడు |

(పెళ్లిచూపుల సీను)

విశ్వనాథం : బావగారూ ! సారీ రాఘవరావుగారూ !

రాఘవరావు : పరవాలేదండి. తప్పేముంది? మీరు ఓ కే అంటే మనం వియ్యంకులమయి పోయినట్లే కదా !

విశ్వ అవుననుకొండి. మరేం లేదు....

రాఘ చెప్పండి. సందేహించకండి. అబ్బాయీ అమ్మాయీ చూసుకోవడం అయి పోయింది కదా !

విశ్వ ఆ ! అయిపోయింది. అంతటితో మన పని అయిపోయింది. కాని ...

రాఘ ఆ ! కాని ఏంటండీ ? చెప్పండీ !

విశ్వ మావాడు అమ్మాయితో ఏకాంతంగా మాట్లాడాలంటున్నాడు.

రాఘ అదీ ... అదీ .....

విశ్వ మీరు మావాడినేమీ అనుమానించనవసరం లేదు.

రాఘ అబ్బే ! అలా అని కాదనుకోండి.

విశ్వ మన తాతల కాలంలో అబ్బాయిలకి అమ్మాయిలను చూపించేవారే కాదట.

తల్లిదండ్రులే నిర్ణయించుకుని సంబంధాలు నిశ్చయించేసేవారట. మన తండ్రుల తరంలో అమ్మాయిని చూపించేవారు. కాని ఇష్టాయిష్టాలు తల్లిదండ్రులవే. ఇక మన టైములో అమ్మాయిని సెలక్ట్ చేసుకునే అవకాశం ఇచ్చేవారు. మరి ఇప్పుడు మన పిల్లల పీరియడ్. పర్సనల్‌గా మాట్లాడుకోవడం ఫేషన్ అయిపోయింది. అంచేత మీరు మరేం అనుకోకండి.

రాఘు  అదేం లేదులెండి. కాని ...

విశ్వ  ఒక విధంగా అదీ మంచిదే అనుకోండి. ఒకరి అభిప్రాయాలు ఒకరికి తెలుస్తాయి. నచ్చితే చేసుకుంటారు. లేకపోతే లేదు. అంతేకాని చూసినంత మాత్రాన ఏం తెలుస్తుంది ? చేసుకుని జీవితాంతం బాధపడేకన్నా ఇది మంచిది కదా!

రాఘు  సరే కానివ్వండి.

-:o0o:-

ప్రేమ్‌కుమార్ : మీ పేరు ?

సరళ  ... ......

ప్రేమ్  ప్లీజ్. మిమ్మల్నేనండి !

సరళ  సరళ

ప్రేమ్  పలకడానికి సరళంగా ఉంది.

సరళ  అంటే ?

ప్రేమ్  ఏం లేదండి. ఉదాహరణకి మీ పేరు రాధ అనుకోండి పలకలేక రాద అనే వాళ్లున్నారు కదండీ !

సరళ  గుడ్ జోక్

ప్రేమ్  ఇది జోక్ అంటారా ? మీరు నవ్వేరు కాబట్టి అయి ఉండొచ్చు. మరి నా పేరు అడగలేదేం మీరు ?

సరళ  దేనికైనా క్యూ సిస్టమ్ మంచిది కదండీ ! మీరు అడగదలుచుకున్నవన్నీ అడిగేయండి. తర్వాత నేనడుగుతాను.

ప్రేమ్  గుడ్. ఏం చదువుకున్నారు ?

సరళ బి.ఎ.

ప్రేమ్ ఉద్యోగం ?

సరళ ఇంకా లేదు.

ప్రేమ్ మీరు చదువుకోవాలని చదువుకున్నారా ? లేక చదువుకుంటే బాగుంటుందని చదువుకున్నారా ?

సరళ రెండింటికి తేడా ఉందా ?

ప్రేమ్ ఎందుకు లేదు ? నాలెడ్జ్ కోసం చదివేది ఒకటి. చదువుకున్నానని సొసైటీలో చెప్పుకోవడం కోసం గాని ఉద్యోగం కోసంగాని చదివేది ఒకటి.

సరళ ఏది మంచిదంటారు ?

ప్రేమ్ నేనడిగిందానికి చెప్పకుండా దాటేస్తున్నారు.

సరళ ఏ ఉద్దేశ్యంతో చదివినా ఫలితమొకటే కదండీ !

ప్రేమ్ కాదు. మొదటి కోవకు చెందిన చదువువల్ల సంస్కారం వస్తుంది. రెండో కోవలో ఆ అవకాశం తక్కువ.

సరళ అలా ఎందుకనుకోవాలి ? అది కేవలం చదువువల్లే కాదు. మనిషిని బట్టి కూడా సంస్కారం ఉంటుంది. చదువుకోని వాళ్లలో సంస్కారవంతులు లేరా? చదువుకున్న వాళ్లలో అనాగరికులు లేరా ?

ప్రేమ్ మీరు ఉద్యోగం చేయాలనుకుంటున్నారా ?

సరళ చెయ్యాలని లేదు. కాని అవసరానికి గాని, కాలక్షేపానికి గాని చేయొచ్చు.

ప్రేమ్ ఇంక మీరేమైనా నన్ను అడగదలచుకుంటే అడగొచ్చు. లేక నేనే నా బయోడేటా చెప్పేయనా ?

సరళ ... .... ....

ప్రేమ్ నా పేరు ప్రేమ్‌కుమార్. ఎమ్.టెక్. హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ కంపెనీలో డిజైన్ ఇంజినీర్‌గా చేస్తున్నాను. జీతం ఎంతో చెప్పనా ?

సరళ వద్దు

ప్రేమ్ ఏం ?

సరళ మీరు నా వయసు అడగలేదు కదా ? ఈ రెండూ అడగకూడదని అంటారు.

ప్రేమ్ బలేవారే ! అయితే నెక్స్ట్ ఏం అడగదలుచుకున్నారో అడిగేయండి.

సరళ మిమ్మల్ని నేను "నువ్వు" అని సంబోధించేననుకోండి. మీకేమనిపిస్తుంది ?

ప్రేమ్ మీరే చెప్పేరు కదా ! అది అనగలిగే మీ సంస్కారం, వినగలిగే నా సంస్కారాన్ని బట్టి ఉంటుంది.

సరళ అదిగో ! మీరు కూడా అడిగిన దానికి దాటవేస్తున్నారు.

ప్రేమ్ అది నేనేం తప్పుగా భావించను. ఇప్పుడు మనమిద్దరం అపరిచితులుగా మీరు మీరు అనుకుంటున్నప్పుడు సన్నిహితులమయ్యాక నువ్వు నువ్వు అనుకోవడంలో తప్పులేదు.

సరళ నైస్. నేను ఉద్యోగం చెయ్యడం మీకు ఇష్టమా ? కాదా ?

ప్రేమ్ సంపాదన కోసమైతే అక్కర్లేదు. సరదాకి, కాలక్షేపానికి చెయ్యాలనిపిస్తే చెయ్యొచ్చు.

సరళ "షట్కర్మయుక్తాం కుల ధర్మపత్నీ"పై మీ అభిప్రాయం ?

ప్రేమ్ పురుషులతో సమానమే మేమూను అని పోరాడే ఈ రోజుల్లో యుక్తమైన ఆ షట్కర్మలు కులధర్మపతికి కూడా ఉండాలి.

సరళ వన్ మోర్ కొశ్చన్

ప్రేమ్ యస్ .... ప్లీజ్

సరళ మీ సెలక్షన్ రూపాన్ని బట్టి ఉంటుందా ?

ప్రేమ్ అలా అయితే మిమ్మల్ని చూడడం అయిపోయేక పెళ్లిచూపుల తతంగం ముగిసిపోయి ఉండేది.

సరళ లాస్ట్ & ఫైనల్

ప్రేమ్ ఓకే ... ప్రొసీడ్

సరళ మీరు కట్నం తీసుకుంటారా ?

ప్రేమ్ మీకు తెలియదా ? టేకింగ్ డౌరీ ఈజ్ ఎ క్రైమ్.

సరళ అందుకని మీరు జంకుతున్నారా ? లేక ....

ప్రేమ్ నో ! నో ! నో ! నాట్ ఎట్ ఆల్ ! నా కివ్వలసిన కట్నం మీరే !

సరళ థాంక్యూ ఫర్ ది కాంప్లిమెంట్.

ప్రేమ్ థాంక్యూ వెరీమచ్ ఫర్ ఎ నైస్ మీటింగ్ ఎండ్ గుడ్ కోపరేషన్

-:o0o:-

లలిత ఏమండీ !

రాఘు ఊ !

లలిత ఏం కాలమో, ఏం పద్ధతులో, అబ్బాయీ, అమ్మాయీ మొగుడూ పెళ్లాలవుతారో లేదో తెలియకుండానే ఈ ఏకాంతపు సమావేశాలేంటండీ ?

రాఘు వాళ్లిద్దరూ మొగుడూ పెళ్లాలయితే బాగుంటుందో లేదో తెలుసుకోవడానికే ఆ ఏకాంత సమావేశం.

లలిత ఏమో ! అబ్బాయి తండ్రి అలా అడిగేసరికి నాకు మతిపోయినంత పనయిందను కోండి. విడ్డూరం కాకపోతే పెళ్లిచూపుల్లో మీరూ నేనూ ఒంటరిగా మాట్లాడు కున్నామా ? అలా అని మన సంసారం చేయడం లేదా? మన కాపురం బాగులేదా ?

రాఘు నా లాగ ఇద్దరిలో ఏ ఒక్కరైనా ఎడ్జస్ట్ అయిపోతుంటే సంసారాలు సజావుగానే సాగుతాయి. కాపురాలు కలకాలం నిలుస్తాయి.

లలిత అంటే మీ ఉద్దేశ్యం ?

రాఘు అదిగో ! అదే ! ఇప్పుడు నేను చెప్పింది.

లలిత సరే లెండి గాని సంబంధం కుదిరిపోయింది కాబట్టి సరిపోయింది లేకపోతే?

రాఘు లేకపోతే ఏమవుతుంది ?

లలిత ఏమో గాని ఇంతకీ అబ్బాయి అమ్మాయినేం అడిగి ఉంటాడు ?

రాఘు అది నన్నడుగుతావేం ? అమ్మాయినడుగు.

లలిత అడిగేను అది చెప్పడం లేదు. సిగ్గు పడుతుంది.

రాఘు నాకు మాత్రం ఎలా తెలుస్తుంది ? నాకేమైనా దివ్యదృష్టి ఉందా ? పోనీ ఓ పని చెయ్యి. అబ్బాయేం అడిగేడని కాకుండా నువ్వేం చెప్పేవు అని అడుగు.

లలిత మీకున్న తెలివితేటలు దానికి లేవనుకున్నారా ?

రాఘు సరే ! ఇప్పుడవన్నీ ఎందుకు గాని పెళ్లయ్యేక ఏదో మాటల్లో అదే చెప్తుంది. అయినా సంబంధం ఎలాగూ సెటిల్ అయిపోయింది కదా !

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1847**

* * *